

# ప్రజాజ్యోతి

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

## వరంగల్


గురువారం 11-09-2025 పేజీలు : 12




పేద కుటుంబాల కూతుళ్ల పెళ్లిళ్లకు

## ప్రభుత్వ ఆర్థిక సహాయం

మిగతా 7లో...



కుటుంబ బంధంలో

# గులాబీ.. దళపతి

**వరంగల్, సెప్టెంబర్ 10 :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ బంధంలో చిక్కుకున్నట్లే కనిపిస్తుంది. తన రక్తం పంచుకుని పుట్టిన వాళ్లే తనకు రాజకీయంగా ఇబ్బందులు పెడుతున్నా ఏమీ చేయలేని నిస్సహాయత స్థితిలోకి కేసీఆర్ వెళ్లారనే అనుకోవాలి. ఎందుకంటే కల్వకుంట్ల కవితను సస్పెండ్ చేసినంత మాత్రాన కవిత చేసిన ఆరోపణలు పార్టీని బాగా డ్యామేజీ చేశాయి. ఒకప్పుడు చాణక్యుడిగా, వ్యూహాలను రచించడంలో దిట్టగా పేరు తెచ్చుకున్న కేసీఆర్ కనీసం తన కుటుంబ సభ్యులను కంట్రోల్ చేసుకోలేకపోతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పేగు బంధంతోటే ఆయన కఠిన చర్యలు తీసుకోలేకపోతున్నారని ఖచ్చితంగా అర్థం చేసుకోవచ్చు. మిగిలిన నేతలను పార్టీకి పంపించిన కేసీఆర్ కవిత విషయంలో ఒక అడుగు వెనక్కు వేసినట్లే అవుతుంది... నిజానికి ఇకపై ఏ జరిగే ఎన్నికల్లోనైనా బీఆర్ఎస్ దే విజయం అని భావించారు. తాను ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో ఉన్నప్పటికీ తనపట్ల ఆదరణ, ఇమేజ్ చెక్కు చెదరలేదని నమ్మారు. కానీ కవిత ఇష్యూతో ఆ నమ్మకం సడలిపోయింది. ఒకవైపు అనారోగ్యం, మరొకవైపు కుటుంబ పరంగా పార్టీలో తలెత్తిన విభేదాలు కేసీఆర్ ను మరింత కుంగదీస్తున్నాయనే అనుకోవాలి. ఈ ఘటన కేవలం కుటుంబంతో సరిపోదన్నది ఆయనకూ తెలుసు. భవిష్యత్ లో నేతలు ఎవరూ తనను కేర్ చేయరన్న విషయమూ ఆయనకు అర్థం అయింది. పార్టీ పై పట్టు చేజారిపోతున్నట్లే కనిపిస్తుంది. కఠిన నిర్ణయం తీసుకోలేక.. చూస్తూ ఉండలేక ఫామ్ హౌస్ లోనే గులాబీ బాస్ మదనపడుతున్నాడు. తెలంగాణలో ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి ఆటోమేటిక్ గా తన వైపునకు మళ్లుతుందని, విజయం తథ్యమని భావించారు. అందుకే ఆయన అసెంబ్లీ సమావే శాలకు కూడా హాజరు కాకుండా దూరంగా ఉన్నారు. కానీ కల్వకుంట్ల కవిత కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని చెప్పడంతో ఉన్న ఇమేజ్ అంతా ఒక్కసారిగా పడిపోయింది.

## కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ప్రమాదం

### వాటర్ సంపులో పడి ఆర్టిజన్ కార్మికుడు మృతి



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్10 :** కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపి లో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భూపాలపల్లి మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన తూండ్ల సురేష్ (34) వాటర్ సంపులో పడి మృతి చెందాడు.

మిగతా 6లో...




నిర్దేశించిన లక్ష్యాల మేరకు

## రుణాల మంజూరు

జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మిగతా 7లో...

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 10:**
తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ పాత్ర విశేషమైనదని, ఆమె మహిళా చైతన్యం, శక్తికి ప్రతీక అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మీ తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గం చూపారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. ఆమె ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తితో పోరాడాలి

**సిపిఐ (ఎంఎల్) లిబరేషన్**

**సిపిఐ (ఎం )**




**పాలకుర్తి సెప్టెంబర్ 10 / ప్రజా జ్యోతి /**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధు రాలు, కామ్రేడ్ చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్, సిపిఐ(ఎం ) ఆధ్వర్యంలో అయిలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, జిల్లా ప్రధాన కార్యదర్శి మోకు కనకా రెడ్డి వేరు వేరుగా మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన వీర వనిత ఐలమ్మ ని, ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి యువతరం కొనసాగించాలని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో ఎర్రజెండా నీడన తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్మించారని తెలిపారు. ఎర్ర జెండా తో భూమి సమస్య పరిష్కారమని తెలంగాణ సాయుధ పోరాటంతో పోరాడిన ఐలమ్మని తెలిపారు. నిజాం ప్రభుత్వం లో రజాకారుల దోపిడి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా సామాన్య ప్రజలపై దొరల పెత్తందారులు సాగిస్తున్న అరాచాకాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టిన వీరవనిత ఐలమ్మని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు గుమ్మడి రాజుల సాంబయ్య, అనంత రజిత, కొనకటి కలింగరాజు గాయాల బాబు తూర్పాటి సారయ్య శివ, సిపిఎం జిల్లా నాయకులు ఇప్ర అహల్య, బూడిద గోపి జోగు ప్రకాష్ మాచర్ల సారయ్య ఎదునూరి మదారు నాయిని శ్రీను బెల్లి సంపత్ ముసుకు ఇంద్రారెడ్డి, మాసంపల్లి నాగయ్య సోమ అశోకు ఐలమ్మ వారసులు చిట్యాల మంజుల, రాణి,పద్మ ప్రజా సంఘాల నాయకులు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏ కే తండా మూడు నరసింహ ఇంట్లోహెచ్.పీ గ్యాస్ లీక్ భయాందోళనతో ఎస్సార్ ఎస్పీ కాలువలో పడవేసిన కస్టమర్

**రాయపర్తి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతి:**
హెచ్.పీ గ్యాస్ నిర్వాహకులు గ్యాస్లను పంపిణీ చేసేటప్పుడు లీకులు లేని వాటిని సప్లై చేయాలని ప్రమాదాల నుండి రక్షించాలని కస్టమర్ మూడు నరసింహ కోరారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఏకే తండాలో మూడు నరసింహ ఇంట్లో బుధవారం హెచ్.పీ గ్యాస్ సిలిండర్ అకస్మాత్తుగా లీక్ అవ్వడంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు ఆరు బయట ఉన్న ఎస్సారెస్పీ కెనాల్ కాల్వలో పడేశారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని కుటుంబ సభ్యులు తండావాసులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాణ్యమైన క్యాశీలనర్లనే సప్లై చేయాలని లీకేజీ ఉన్న వాటిని సప్లై చేస్తే కస్టమర్లు ఇబ్బంది పడతారని గ్యాస్ లీక్ కానీ గ్యాస్ లను సప్లై



చేయాలని కోరారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలలో పాల్గొన్న తీన్మార్ మల్లన్న పొలిటికల్ జేఏసీ నాయకులు

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, సెప్టెంబర్ 10:**
బుధవారం రోజున జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జ్ రవి పటేల్ చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది అనంతరం కవి పటేల్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఆశయాల అనుకూలంగా పనిచేస్తామని తెలంగాణలో స్వతంత్రం రాకముందు వారి అరాచకాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అణిచివేత వెట్టి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి బహుజన ప్రజలను ఐక్యం చేస్తూ ప్రజా ఉద్యమాలతో ముందుకు పోయిన చాకలి ఐలమ్మ అప్పటి కాలంలో ఆధిపత్య కులాల అణిచివేత భయం గుప్పెట్లో ప్రజలు అనుక్షణం ప్రాణమాన లను కాపాడుకోవడమే మన యొక్క ధ్యేయమని ఉద్యమ కెరటంలా ఎన్నో పోరాటాలు చేసిన ఐలమ్మ గారికి భూపాలపల్లి తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్



జెఏసి ఘన నివాళులు ఈ కార్యక్రమంలో రేగల్ల కరుణాకర్ రజక నడిగొట్టు ప్రశాంత్ రజక మోటపోతుల సమ్మయ్య ఇనుగాల ప్రణీత్ పిట్టల రాంబాబు గుమ్మడి భరత్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం


**మండల అధ్యక్షురాలు గంగిడి కవిత**




**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండల కేంద్రంలోని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం నర్సంపేట డివిజన్ ఇంచార్జ్ నర్సేట యాదగిరి అధ్యక్షతన మండల కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాస్కర రావు పాల్గొని మాట్లాడుతూ సంఘం బలోపేతంపై దిశ నిర్దేశం చేశారు భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి ప్రతి పౌరుడు తమ హక్కులను బాధ్యతలను తెలుసుకోవాలని పిలుపునిచ్చారు కుల మతాల కు అతీతంగా పరిపాలన సాగాలని కమ్యూనిటీల పేరుతో ఏర్పడిన విద్యావ్య వస్థలు రద్దుచేసి కామన్ విధానాన్ని కొనసాగించాలని వెనుకబడిన వర్గాలకు రిజర్వే షన్లు అమలు చేయా లని అవినీతి అక్రమార్కులకు వెంటనే శిక్ష అమలయ్యే విధంగా చట్టాలను రూపొం దించాలని వాటికోసం అంతర్జా తీయ మానవ హక్కు ల సంఘం ప్రతినిధులు పోరా టాలను ఉధృతం చేయాలని ప్రజల పక్షాన గొంతుకై వారి అభివృద్ధిని ఆకాంక్షించాలని అందుకోసం సైనికుల ఈ సంఘం నాయకులు పనిచే యాలని ఆయన వారికి పిలుపునిచ్చారు అనంతరం అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం చెన్నారావు పేట నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవ డం జరిగింది మండల అధ్యక్షులు గంగిడి కవిత ఉపాధ్యక్షులు కత్తి స్వామి ప్రధాన కార్యదర్శి మాదారపు శ్రీను మండల కన్వీనర్ బండి పద్మ మండల ముఖ్యదారులు ఓరుగంటి కట్టయ్య మంజుల చెన్నారావుపేట గ్రామ అధ్యక్షులు తీగల అశోక్ కుమార్ లింగగిరి గ్రామ అధ్యక్షుడు పాలకుర్తి వెంకన్న ఖాదర్ పేట గ్రామ అధ్యక్షులు అరిగెల కుమారస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి చిరంజీవి గారు వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రవి కిరణ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు కొమ్ముల దిలీప్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి సునీత ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ కారు స్వామి నాయకులు సాదు నర్సింహారావు బాబు మంత్రి మంజుల, కుసుమ ఆమని మేకల సుధా , తదితరులు పాల్గొన్నారు.

# తరిగొప్పులలో పాస్టర్ సతీమణి సుజాత జ్ఞాపకార్థ కూడిక

**తరిగొప్పుల సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్ సతీమణి సుజాత గారి జ్ఞాపకార్థ కూడిక ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రజలు, విశ్వాసులు పెద్ద సంఖ్యలో హాజరై ఆమెకు నివాళులు అర్పించారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మాజీ సర్పంచ్ ప్రభుదాస్, మండల యూవ నాయకులు చింతల జైపాల్ యాటేల్లి ఉప్పలయ్య,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ, సుజాత గారు ఎల్లప్పుడూ సేవాభావంతో అందరికి అండగా నిలిచినవారని, సమాజంలో అనుసరణీయమైన ముద్ర వేశారని పేర్కొన్నారు. ఆమె జ్ఞాపకాలు ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు.చివరగా, సుజాత గారి



ఆత్మకు శాంతి చేకూరాలని అందరూ ప్రార్థించారు.

# స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహ ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పాలకుర్తి సెప్టెంబర్ 10 / ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలో ప్రధమ స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న విగ్రహానికి బుధవారం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన విగ్రహావిష్కరణ చేశారు అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఉయ్యాలవాడ నర్సింహ రెడ్డి సారథ్యంలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా రైతాంగ హక్కుల కోసం పోరాడిన తొలి స్వతంత్ర సమరయోధుడు వడ్డే ఓబన్న ఒకరు. వ్యవసాయ భూముల పై బ్రిటిష్లు విధించిన శిస్తు లు చెల్లించకుండా, ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించారని, వారి ఆశయాలు దేశభక్తి స్ఫూర్తిని కొనసాగించాలని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, కమ్మగాని నాగయ్య, పన్నీరు వెంకన్న, ఎండి




సలీం, పెనుగొండ రమేష్, కామారం సునీల్, ప్రజాప్రతినిధులు, వడ్డే ఓబన్న కుటుంబ సభ్యులు,వడ్డెర సంఘం నాయకులు బొమ్మిశెట్టి కుమార్, ఎల్లేష్, సోమ నరసయ్య, శివరాత్రి పుల్లయ్య సోమయ్య గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత

## చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కాన్ఫెరెన్స్ హాల్ లో బుధవారం వర్ధంతి కార్యక్రమం నిర్వహించగా అదనపు కలెక్టర్ బెన్న లోమ్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, వివిధ శాఖల అధికారులు, వివిద కుల సంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం




పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో వెనుకబడిన తరగతుల జిల్లా అభివృద్ధి అధికారి నరసింహ రావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ జనగామ చైర్మన్ శివ రాజ్ యాదవ్, చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల సంపత్, మనవరాలు శ్వేత, జనగామ జిల్లా టౌన్ రజక సంఘం గౌరవ అధ్యక్షుడు నర్సింహులు, నాయి బ్రాహ్మణ సంఘ కార్యదర్శి అవినాష్, బిసి సంఘం అధ్యక్షుడు వీరస్వామి, బీసీ సంఘాల జేఏసీ చైర్మన్ జాయ మల్లేష్, దిశా కమిటీ సభ్యుడు శ్రీనివాస్, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బైకు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :** ద్విచక్ర వాహన ప్రమాదంలో ఒక వ్యక్తికి గాయాలై, వాహనం నడుపుతున్న వ్యక్తి చికిత్స పొందుతూ మరణించిన ఘటన కొడకండ్ల మండలంలో జరిగింది. స్థానిక ఎస్ఐ చింతరాజు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం పెద్ద వంగర మండలం కాన్వాయిగూడెం గ్రామానికి చెందిన కాసాని ఐలయ్య (35), ద్విచక్ర వాహనాన్ని నర్సింగాపురం వద్ద అజాగ్రత్తగా, అతివేగంగా నడుపుతూ, ఎదురుగా వస్తున్న బాటసారి యాకయ్య ను ఢీకొట్టాడు. బాటసారి యాకయ్య కు గాయాలు కాగా, ద్విచక్ర వాహనం



నడుపుతున్న కాసాని ఐలయ్య కింద పడిపోవటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఐలయ్య ను 108 వాహనంలో ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మరణించినట్లు ఎస్ఐ చింతరాజు తెలిపారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# ప్రజలకు నిరంతరం విద్యుత్ సేవలు అందించాలి

## -ఎస్ఈ గౌతమ్ రెడ్డి వరంగల్ రూరల్ ఇంచార్జ్ డిఈ ఆనంద్



**సంగెం,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి):** మండల టీఎస్ఎన్పిడిసిఎల్ ఏఈ ఆపరేషన్ సంగె%శీ% పరిధిలోని 33కేవీ నల్లబెల్లి సబ్ స్టేషన్ లో నూతన 11కేవీ నార్లవాయి ఫీడర్ ని ఎస్ఈ ఆపరేషన్ వరంగల్ గౌతమ్ రెడ్డి వరంగల్ రూరల్ ఇంచార్జ్ డిఈ ఆనంద్ చేతులమీదుగా బుధవారం రోజున ఛార్జ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ...ప్రజలకు నిరంతర%శీ% విద్యుత్ సేవలు అందించే ఉద్దేశ్యంలో భాగంగా నల్లబెల్లి సబ్ స్టేషన్ లో 11కేవీ నార్లవాయి ఫీడర్ ఛార్జ్ చేయడం జరిగిందని తెలిపారు.అదేవిదంగా వరంగల్ రూరల్ ఇంచార్జ్ డిఈ ఆనంద్ ఫీల్డ్ లో పనిచేస్తున్న సిబ్బంది తప్పనిసరిగా ఫీల్డ్ లో ఎర్త్ డీఛార్జ్ రాడ్,సేఫ్టీ బెల్ట్ హెల్మెట్ ధరించి ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా సోలర్ విద్యుత్ పై ప్రజలకు అవగాహనా కల్పించి వినియోగదారుల కంప్లైంట్స్ అటెండ్ కావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాపులకనపర్తి సబ్ డివిజన్ ఏడిఈ రవికుమార్,సంగె%శీ% సెక్షన్ ఏఈ మధు సుధన్,సబ్ ఇంజనీర్ రాజేష్ కుమార్,సీనియర్ లైన్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి,లైన్ ఇన్స్పెక్టర్ పాషా,లైన్మాన్ బాబురావు,అసిస్టెంట్ లైన్మెన్స్ రాజ్ కుమార్,కాశీరం,శ్రీను,కాంట్రాక్టర్ సంపత్ రావు,ఆన్ మెన్స్ కొంరెల్లి,సుధన్,సుమన్,భాస్కర్,సురేష్ ఆపరేటర్స్ బిక్షపతి,వీరయ్య పాల్గొన్నారు.

# ఆపన్న హస్తం అందిస్తున్న సనాతన హిందూ సేవా సమితి

## - స్థాపించిన ఏడాదిలోనే 110 సేవా కార్యక్రమాలు నిర్వహణ

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** ఆర్థిక ఇబ్బందులతో




కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలుస్తుంది సనాతన హిందూ సేవా సమితి. స్థాపించిన ఏడాదిలోనే 110 సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు సమితి బాధ్యులు. పేదలకు, ఆపదలో ఉన్నవారికి, ఏ ఆధారం లేని వృద్ధులకు, ఆదాయం లేని చిన్న దేవాలయాలకు, సందర్భాన్ని బట్టి సమాజ%శీ% కోసం, తన వంతుగా ఏదైనా చేయాలి అనే ఆలోచన నుండి పుట్టిందే ఈ సనాతన హిందూ సేవా సమితి అని సమితి వ్యవస్థాపకులు తాళ్లపల్లి నగేష్ అన్నారు. బుధవారం సమితి నుండి చిన్న వయసు లోనే భర్త చనిపోయి, ఉన్న ఒక్క కొడుకు మానసిక వికలాంగుడు అయి ఇటు ఆరోగ్య సమస్యలు, ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వరంగల్ లోని రామన్నపేట కు చెందిన సింగారపు లత కుటుంబానికి రెండు నెలలకు సరిపడా బియ్యం మరియు నిత్యావసరాలు అందజేశారు. అనంతరం సమితి వ్యవస్థాపకుడు నగేష్ మాట్లాడుతూ కేవలం ఒకే ఒక్క సంవత్సరంలో 110 సేవా కార్యక్రమాలు చేయడం మాములు విషయం కాదు. ఎంతో సమయం కేటాయించి, ప్లానింగ్ చేసి, ఎంతో కష్టపడితే చేయగలిగాము. సమితి ద్వారా సహాయం పొందిన ఎన్నో కుటుంబాలు ఎంతో సంతోషం వ్యక్తం చేయడమే కాకుండా మమ్ములను ప్రత్యేకంగా అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ వ్యవస్థాపకుడు తాళ్లపల్లి నగేష్, ఉపాధ్యక్షుడు అనుమాండ్ల రాజేందర్, సలహాదారు ప్రతాపగిరి గణేష్, గ్రూప్ సభ్యులు నోముల మహేష్ బాబు, గంగిడి ధర్మారెడ్డి, దిడ్డి మోహన్, చందా రమేష్, ప్రతాపగిరి రమేష్ పాల్గొన్నరు.

# రావణవధను ఘనంగా నిర్వహిస్తాం

**- రంగశాయిపేట దసరా సమితి అధ్యక్ష కార్యదర్శులు గుండు పూర్ణచందర్, దామెరకొండ కరుణాకర్**

**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గం రంగశాయిపేట లోని మహంకాళి గుడి ఆవరణలో అక్టోబర్ 2వ తేదీ విజయదశమి పండుగ రోజున రావణవధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తామని దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అన్నారు. బుధవారం స్థానిక కాంక్ష కన్వెన్షన్ హాల్ నందు దసరా ఉత్సవ సమితి అధ్యక్షులు గుండు పూర్ణచందర్ అధ్యక్షతన సమావేశం జరిగినది. ఈ సందర్భంగా పూర్ణచందర్ మాట్లాడుతూ గత 42 సంవత్సరములుగా రావణ వధ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే అక్టోబర్ 2 దసరా పండుగ రోజున రావణ వధకు ఏర్పాట్లు మొదలు పెడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమానికి కార్పొరేషన్, ప్రభుత్వపరంగా ఏర్పాట్లు చేయడానికి గాను రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మురళీధర్ రావు, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణితో పాటు జిల్లా కలెక్టర్, కమిషనర్, ఇతర సంబంధిత అధికారులు అందరినీ కలిసి వినతి పత్రాలు అందించి ఆహ్వానం పలుకుతామని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ రోజున నిర్వహించే ఈ రావణ కార్యక్రమానికి ప్రజలందరూ సహకరించి



విజయవంతం చేయాలని కోరారు. ఉత్సవ సమితి ప్రతినిధులందరూ కూడా విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని అన్నారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు పరికిపండ్ల రాజేశ్వర్ రావు, డాక్టర్ కోట శ్రీధర్ కుమార్, వలుపదాసు రాజశేఖర్, కోశాధికారి కొక్కొండ భాస్కర్, కార్యదర్శులు కంచ రమేష్, డాక్టర్ రేణికుంట్ల ప్రవీణ్ కుమార్, పాకాల మనోహర్, బజ్జూరి వీరేశం, పస్తం బిక్షపతి, వంగరి శ్రీనివాస్, కత్తెరపల్లి వేణు, ముఖ్య సలహాదారులు బివి రామకృష్ణ ప్రసాద్, చిమ్ముని చంద్రమౌళి, కమిటీ సభ్యులు బక్కి వంశీ, గుండు నవీన్ కుమార్, దేవునూరి వెంకటేశ్వర్లు, కన్నెబోయిన కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నర్మెటలో సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ సభ కరపత్ర ఆవిష్కరణ

**ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట//** సేవాలాల్ సేన ఆవిర్భావ దినోత్సవ కరపత్ర ఆవిష్కరణ నర్మెట మండల కేంద్రంలో చౌరస్తా లో జరిగింది. మండల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధారావత్ రమేష్ మాట్లాడుతూ %-% సంతు తపస్వి జగద్గురు శ్రీ రామ్ రావు మహారాజ్ ఆశీస్సులతో గత 09 - 09 -2015 న సేన స్థాపించబడిందని తెలిపారు.సేవాలాల్ సేన అనేది ఒక పేరు మాత్రమే కాకుండా గిరిజనుల కోల్పోతున్న సంస్కృతి పరిరక్షణతో పాటు, రాజ్యాంగంలో కల్పించిన హక్కులు, సమానత్వం, స్వయం పాలన సాధన కోసం ఏర్పడిన ఉద్యమమని చెప్పారు.ప్రభుత్వాలు గిరిజన రిజర్వేషన్లను బలహీనపరిచే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆరోపిస్తూ, గిరిజన మేధావులు, విద్యావంతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.సేవాలాల్ సేన ఆవిర్భావానికి పది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ నెల14నజనగామ జిల్లా కేంద్రంలో ఎస్ ఎస్ ఎన్ వేడుక మందిరంలో దశాబ్ది జెండా ఆవిష్కరణ సభను ఘనంగా నిర్వహించనున్నట్లు ధరావత్ రమేష్ వెల్లడించారు. ఈ సభకు గిరిజన నాయకులు, మేధావులు




హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన యువజన జిల్లా అధ్యక్షులు మోహన్ నాయక్, సేవాలాల్ సేన ప్రధాన కార్యదర్శి ధరావత్ వినోద్ నాయక్, సేవాలాల్ సేన మండల ఉపాధ్యక్షులు సుమన్, జనగామ జిల్లా సోషల్ మీడియా బీమ్ సింగ్ నాయక్, జిల్లా నాయకులు శ్రీను, సోషల్ మీడియా అశోక్,బాల్ సింగ్ నాయక్, మాజీ సర్పంచ్ శంకర్, వీరు నాయక్, దేవేందర్, రాజన్న, నరసింహ, మంజీయా, తదితరులు పాల్గొన్నారు.

# దొరల పెత్తనాన్ని ఎదురించిన ధీశాలి రజాకార్లను తరిమికొట్టిన వీర వనిత

**చాకలి ఐలమ్మ స్ఫూర్తి అందరికీ ఆదర్శం**




**ప్రజా జ్యోతి న్యూస్ నర్మెట //** రజక సంఘ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి, రజక అధ్యక్షులు ప్రజ్ఞాపురం అంజయ్య ఘనంగా నివాళులు అర్పించారు.ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువలేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని, ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా చంద్రయ్య కనకయ్య నరసింహులు శ్రీధర్ యాదగిరి సంపత్ రాజేష్ కరుణాకర్ మల్లేష్ సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యతో సమస్యలు పరిష్కారం కావు

**- ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ కోడిమాల శ్రీనివాసరావు మరియు ఏ బుజంధర్ రెడ్డి**



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా ఏవివి కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం కొడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఆత్మహత్యల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి సైకాలజిస్ట్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ భుజేందర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ నేటి యువత లక్ష్యం వైపు పయనిస్తూ కొన్ని అనివార్య కారణాలవల్ల లక్ష్యాన్ని సాధించలేకనప్పుడు ఆత్మహత్యలే శరణ్యమని అనుకొని ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇది చాలా దారుణం ఆత్మహత్యలు సమస్యకు ఎప్పుడు పరిష్కారం కాదని ఇంకా తనపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులకు, ఇతరులకు హాని కలుగుతుందని దయచేసి ఎవ్వరు ఆత్మహత్య చేసుకోవద్దని అన్నారు. లక్ష్యం నెరవేరనప్పుడు ఎప్పుడూ ప్లాన్ "బి" సిద్ధంగా ఉండాలని ఇంకా ఎన్నో ప్రత్యామ్నాయ అవకాశాలు మనకు ఈ సమాజం అందిస్తుందని దీని గ్రహించి జీవితంపై ఆశావాదం దృక్పథంతో ముందుకు సాగాలని తెలిపారు. దీనికి కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్,ఆత్మీయుల సహాయ సహకారాలు ఎంతో అవసరమని అన్నారు .అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ నేటి యువత చాలా సున్నిత మనస్కులు ఉంటున్నారని చిన్న చిన్న సమస్యలను ఎదుర్కొనలేక ఆత్మహత్యలకు పాడుతున్నారని ప్రతి సంవత్సరము ఇండియాలో లక్షకు పైగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇందులో అధిక భాగం యువతే ఉన్నారని అన్నారు. ఇది చాలా ఆందోళనకరమైన విషమని తెలియజేస్తు విద్యార్థులను సంఘటితపరిచి ఆశావాద దృక్పథం పై అవగాహన కార్యక్రమాలు, జీవితం యొక్క గొప్పతనాన్ని తెలియజేస్తు ప్రముఖ మానసికవేత్తలతోని శిక్షణ ఇప్పించి తద్వారా వాలంటీర్లు తమ యొక్క మిత్రులకు, పెద్దలకు అందరికీ అవగాహన కలిగించాలని వాలంటీలను కోరారు. ఈ కార్యక్రమంలో సైకాలజిస్ట్ డాక్టర్ అనిత ,అధ్యాపకురాలు దేశ బోయిన స్వప్న , డాక్టర్ శ్రీధర్, జి శ్రీనివాస్ వాలంటీర్లు చెయాంక్ ,సిద్ధు, చిరంజీవి, రాజ్ కుమార్, సాత్విక్, నీరజ్, దేవి శ్రీ ప్రసాద్ ,సాయి హర్షిత్, గణేష్, మన్విత, నవ్య, హర్ష ,ప్రవలిక, స్రవంతి, సాత్విక తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ పార్వతీ సమేత రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్న.


**హైదరాబాద్ సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు**

**నల్లబెల్లి, సెప్టెంబర్ 9( ప్రజా జ్యోతి):**నల్లబెల్లి మండల కేంద్రంలోని శ్రీ పార్వతీ సమేత రాజరాజేశ్వర స్వామిని హైదరాబాద్ వాస్తవ్యులు బుధవారం దర్శించుకున్నారు. ఆలయ విశిష్టతను తెలుసుకున్న హైదరాబాద్ పట్టణానికిచెందిన సంపంగి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ( సంపంగి టైగర్స్ టీం) కు చెందిన 40 మంది దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోరుకున్న వారికి కొంగుబంగారంగా వెలసిల్లుతున్న నల్లబెల్లి రాజరాజేశ్వర స్వామి దేవాలయం పట్ల దర్శించుకోవాలని ఆసక్తి కలిగి ఇక్కడికి రావడం జరిగిందని వారు తెలిపారు. కంపెనీకి సంబంధించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మద్దెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ దేవాలయాన్ని సందర్శించడం జరిగిందన్నారు. వీరి వెంట ఆలయ ధర్మకర్తల్లో ఒకరైన తాటిపెల్లి సుదర్శన్ తదితరులు ఉన్నారు. అనంతరం దేవాలయ పూజారి పెండోట మురళీ మోహనా చారి అభిషేకాలు నిర్వహించడంతోపాటు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ విశిష్టత పరిసర గ్రామాలకే కాక జిల్లాలు రాష్ట్రాలు కందంతరాలకు తెలియడం పట్ల పలువురు భక్తులు ఆనందం చేశారు.



## ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి. నివాళులు అర్పించిన రజక జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిశాల రాజేష్.

**వర్ధన్నపేట, సెప్టెంబర్ 11.(ప్రజా జ్యోతి):** ఇల్లంద గ్రామంలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా రజక జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఎలిశాల రాజేష్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గొప్ప వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. "భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం" ఆమె చేసిన పోరాటాన్ని రాజేష్ గుర్తుచేశారు. "భూమి నాది, పండించిన పంట నాది, తీసుకెళ్లడానికి దొర ఎవ్వడు?" అని ధైర్యంగా ప్రశ్నించి, దొరలకు ఎదురు తిరిగిన ఐలమ్మ ధైర్యం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం అన్నారు. ఆమె మాటలు తూటాలుగా మారి దొరల గుండెల్లో బడబాగ్నిలా రగిలాయని, తెలంగాణ రైతాంగ విప్లవానికి ఆమె నాంది పలికారని తెలిపారు. నేటికీ అనేక ఉద్యమాలకు ఆమె స్ఫూర్తిగా నిలుస్తున్నారని, అలాంటి గొప్ప వీరనారికి తమ వందనాలు అని రాజేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం పెద్దలు




మునుగుంట్ల సూరయ్య, మునుకుంట్ల రాము, మునుకుంట్ల సాయిలు, పరకాల యాదగిరి, పరకాల నాగరాజు, కందుల మల్లయ్య, మునుకుంట్ల బిక్షపతి, మునుకుంట్ల సంపత్, మునుకుంట్ల నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ పోరులో విరనారి చిట్యాల ఐలమ్మ,,

### సిపిఎం:జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్..

**నర్సంపేట/ప్రజాజ్యోతిః** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆమె విగ్రహనికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కోరబోయిన కుమారస్వామి, హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట విల్లంబై, అలుపెరుగని ఆయుధమై, కదిలిన ధీరవనిత ఐలమ్మ అని అన్నారు, దొర గాడి గుండెలపై సింహ స్వప్నమై, గర్జించిన విప్లవ మూర్తి. మహిళా చైతన్య స్ఫూర్తి. నిరంతరం మార్పు కోసం పని చేసి తెలంగాణ ప్రజలకు ఆదర్శమైన వ్యక్తి. ఒక ఉన్నతమైన ఆశయాల కోసం ఉద్యమిస్తున్నా ఎంతోమందికి ప్రేరణగా నిలిచిన వారు ఐలమ్మ,కి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నాం .. ఉద్యమ చరిత్రలో ఉమ్మడి వరంగల్ జిల్లా కు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. అట్లాంటి గడ్డపై పుట్టిన తాను భూస్వామ్య ఆగడాలను చిన్నతనము నుండి చూస్తున్నా అన్యాయాలను, అక్రమాలను ఎదిరించడానికి పోరు సైరనై, కదిలింది. నైజాం సర్కార్ సాగిస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా, పీడిత, తాడిత జనాలకు తోడుగా వెట్టిచాకిరి బానిసత్వానికి గురవుతున్న ప్రజలను చైతన్య పరచడం కోసం ఉద్యమ బాట గా సాగారు. తెలంగాణ ప్రాంతమంతా నైజాం ఏలుబడి లో ఉండి దొరలు, భూస్వాములు, జాగీర్దారులు మాల్ పటేల్ పట్వారీ వ్యవస్థను ధ్వంసం చేయడానికి, కార్మిక, కర్షక పోరాటాలకు పురుడు పోస్తున్న కాలంలో, రైతులంతా సంఘటితమై ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుల నాయకత్వం అండతో కదులుతున్న సందర్భంలో, దొర అహంకారానికి, అరాచకాలను అడ్డుకొని విముక్తి కలిగించాలని సాయుధ పోరాటానికి నడుము కట్టి, తుపాకి



చేతబట్టి నడిచిన వీరనారి. సాయుధ పోరాట చరిత్రలో వారి ప్రస్థానం చిరస్మరణీయం. ఆంధ్రమహాసభలో భాగస్వామ్యామై, కదిలిన ధీరవనిత. మహిళా హక్కుల కోసం ఉద్యమాలు సాగించింది. ప్రజలందరి బాగు కోరే వ్యవస్థ రావాలని చివరి శ్వాస వరకు పోరాడి నిలిచి గెలిచింది. వారి జీవితమంతా చరిత్ర చెరిపేసిన చెరగని ముద్ర గా నిలిచిపోతుంది. ఈ నేలపై ఉద్యమిస్తున్న వారికి ఆదర్శప్రాయురాలు అవుతుంది. ఉన్నతమైన విలువల కోసం పని చేసే నేటి తరానికి, భవిష్యత్ తరాలకు నిత్య స్ఫూర్తి దాయకంగా నిలిచిన విప్లవ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, ఎండీ ఫరీదా,వజ్జంతి విజయ, బిట్ర స్వప్న, కలకోట అనిల్, కలకోట అనిల్, బీ లక్ష్మి,గణిపాక విలియం కెరీ, దాసరి నరేష్, ఐటీపాముల వెంకన్న, ఎల్లయ్య వీరన్న, ప్రశాంత్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన నాటు కోళ్ళ షెడ్డు ను ప్రారంభించిన

### - ఎంపీడీఓ శంకర్ నాయక్ - తహసీల్దార్ టి. వెంకటస్వామి

**పర్వతగిరి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** పర్వతగిరి మండల కేంద్రంలోమహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా దాదాపు రెండు లక్షల 98,445 రూపాయల తో లబ్ధిదారుడు పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన చెందిన కొల్లూరి నాగరాజు నిర్మించిన నూతన నాటు కోళ్ల పెంపకం షెడ్డు ను



బుధవారం పర్వతగిరి ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్, తహసీల్దార్ టి. శంకర్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ నీరుద్యోగ యువతీ యువత జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా కల్పిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. తహసీల్దార్ మాట్లాడుతూ నిరుద్యోగ యువత మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ అన్నారు . మండల కేంద్రానికి చెందిన కొల్లూరు నాగరాజు కోళ్ల పెంపకం షెడ్డును నిర్మించడంలో హర్షం వ్యక్తం చేసారు. ఈజీఎస్ ఏపీవో సిసి సిబ్బందిలకు చేస్తూ గ్రామీణ యువతీ యువకులను మాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన నాటు కోళ్ల సతినిర్మానం దగ్గరికి తీసుకొని వచ్చి వారికి అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఓ సుశీల్ కుమార్, సీసీ రాజు, టెక్నికల్ అసిస్టెంట్ స్రవంతి, కార్యదర్శి రఘు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి

### ఎంసీపీఐయు మండల కార్యదర్శి ఎండి ఇస్మాయిల్

**సంగెం,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి):** వీరతెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధులు మాజీ శాసనసభ్యులు అమరదేవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ శతజయంతి వారోత్సవాల సందర్భంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఓంకార్ పాత్ర అనే అవసరం మీద రాష్ట్ర సదస్సు జిల్లా తొర్రూరు మండలంలో తిరుమల గార్డెన్ లో ఉదయం 12 గంటల నుండి నాలుగు గంటల వరకు జరుగును. ఈ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కరా పత్రాలను సంగెం మండలంలో ఎంసీపీఐయు మండల కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో దుబ్బాకి రాజు జక్కా అశోక్ శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



## తెలంగాణ వీరవనిత పోరాట యోధురాలు

### చాకలి అయిలమ్మకు ఘన నివాళి.

**నల్లబెల్లి, సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ వీర వనిత పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో గ్రామ రజక సంఘం అధ్యక్షుడు రాపాల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా నర్సంపేట డివిజన్ గౌరవ అధ్యక్షుడు నాగేల్లి మొగిలి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ ఆమె చేసిన భూపారాటం ప్రపంచవ్యాప్తంగా ప్రాచురియం పొందింది. భూ పంపిణీ అంశం రాజకీయ ఎజెండాగా మారిందంటే అందుకు ప్రేరణ ఐలమ్మ చేసిన పోరాటమే. నిజాం నియంతృత్వ పాలనపై తిరుగుబాటు బావుట ఎగరవేసిన యోధురాలు అలాంటి మహెూన్నత యోధురాలను స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశయాలను తెలంగాణ యువత కొనసాగించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు చింతకింది కుమారస్వామి, మాజీ సర్పంచ్ నానా బోయిన రాజారాం యాదవ్, మాజీ ఎంపీటీసీలు వైనాల వీరస్వామి, జన్ను జయరాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బత్తిని మహేష్, బీసీ సంఘాల గ్రామ అధ్యక్షుడు సామల దేవేందర్, సిపిఎం మండల నాయకుడు బొడిగె సమ్మయ్య, రజక గ్రామ ప్రధాన కార్యదర్శి వైనాల రాజు, కొత్తపెల్లి అశోక్, వైనాల సార మల్లు, జంపయ్య, వీరస్వామి, రాయరాకుల రమేష్, జక్కయ్య, వైనాల మధు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ఉద్దేశం

### అదనపు డిఆర్డిఓ రేణుక దేవి.

**నల్లబెల్లి ,సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** మహిళలను కోటీశ్వరులను చేయాలని ఉద్దేశంతోనే ప్రభుత్వం పని చేస్తుందని అదనపు డిఆర్డిఓ రేణుకా దేవి అన్నారు స్థానిక మదర్ థెరిసా మండల సమాఖ్య కార్యాలయంలో జరిగిన నెలవారీ కార్యవర్గ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మహిళల ఆర్థికాభివృద్ధికి సంఘాల్లో చేరి పంచసూత్రాలను పాటించాలని సూచించారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పెట్రోల్ బంకులు, బస్సులు, టీ స్టాల్స్ వంటి అవకాశాలు కల్పిస్తోందని తెలిపారు. అలాగే మహిళలు, దివ్యాంగులు, బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని, విద్య కొనసాగించేందుకు ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు రాయాలని ప్రోత్సహించారు. కార్యక్రమంలో డిపిఎం దాసు ,బి ఎల్ ఏపిఎం రాజు ,ఫామ్ ఏటీఎం సారయ్య ,ఏపిఎం సుధాకర్ ,మండల సమాఖ్య అధ్యక్షురాలు మమత ,కార్యదర్శి స్వప్న ,కోశాధికారి మౌనిక ,సీసీలు యాకూబ్ ,సాంబయ్య ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు పేరుతో పద్మశాలిలను మోసం చేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిది

**ధరావత్ రాజేష్ నాయక్**

**జనగామ (కొడకండ్ల) సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి) :**
టెక్స్ టైల్ పార్కు ఏర్పాటు పేరుతో పద్మశాలిలను మోసం చేసిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు దారావత్ రాజేష్ నాయక్ బుధవారం అన్నారు. కొడకండ్ల మండల కేంద్రంలో టెక్స్ టైల్ పార్క్ మంజూరు జరిగిందని శిలాఫలకంపై 61.54 కోట్ల నిధులు మంజూరు జరిగినవని శంకుస్థాపన పేరుతో కొడకండ్ల మండల కేంద్రంలో పద్మాశాలిలను, అమాయకులను చేసి వారి ఓట్లను దండుకోవాలనీ, మరోసారి గద్దెనెక్కాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ప్రయత్నించారని అన్నారు. దయాకర్ రావుకు పాలకుర్తి నియోజకవర్గంలో ప్రజలను మోసం చేయడంలో వెన్నతో పెట్టిన విద్య అని వారి మోసాలను గ్రహించి ప్రజలు ఓడించినా తీరు మారలేదని, నియోజకవర్గ ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. రేపు జరగబోయే స్థానిక ఎలక్షన్ లో ప్రజలు బిఆర్ఎస్ కు బుద్ధి




చెబుతారని స్థానిక ఎలక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థులను అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులను గెలుచుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, కొడకండ్ల టౌన్ అధ్యక్షుడు, మసురం రవిందర్, యాకేష్ యాదవ్, వెంకన్న, సంజీవ, గఫూర్, అనిల్, హరిష్, కనకయ్య, బాలాజీ, రమేష్, రాజు,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## వీరనారి చిట్యాల ఐలమ్మ నేటి యువతకు స్ఫూర్తి

**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్**

**చెన్నారావుపేట సెప్టెంబర్ 10 ( ప్రజా జ్యోతి):**
భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ గారి 40వ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఉప్పరపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించడం జరిగింది, ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పరికి మధుకర్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట విల్లంబై, అలుపెరుగని ఆయుధమై, కదిలిన ధీరవనిత ఐలమ్మ అని అన్నారు, దొర గాడి గుండెలపై సింహ స్వప్నమై, గర్జించిన విప్లవ మూర్తి. మహిళా చైతన్య స్ఫూర్తి. నిరంతరం మార్పు కోసం పని చేసి తెలంగాణ ప్రజలకు ఆదర్శమైన వ్యక్తి. ఒక ఉన్నతమైన ఆశయాల కోసం ఉద్యమిస్తున్నా ఎంతోమందికి ప్రేరణగా నిలిచిన వారు ఐలమ్మ. కి వినమ్రంగా జోహార్లు అర్పిస్తున్నాం . ఉద్యమ చరిత్రలో ఉమ్మడి వరంగల్ జిల్లా కు ఒక ప్రత్యేకమైన స్థానం ఉంటుంది. అట్లాంటి గడ్డపై పుట్టిన తాను భూస్వామ్య ఆగడాలను చిన్నతనము నుండి చూస్తున్నా అన్యాయాలను, అక్రమాలను ఎదిరించడానికి పోరు సైరనై, కదిలింది. నైజాం సర్కార్ సాగిస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా, పీడిత, తాడిత జనాలకు తోడుగా వెట్టిచాకిరి బానిసత్వానికి గురవుతున్న ప్రజలను చైతన్య పరచడం కోసం ఉద్యమ బాట గా సాగారు. తెలంగాణ ప్రాంతమంతా నైజాం ఏలుబడి లో ఉండి దొరలు, భూస్వాములు, జాగీర్దారులు మాల్ పటేల్ పట్వారీ వ్యవస్థను ధ్వంసం చేయడానికి, కార్మిక, కర్షక పోరాటాలకు పురుడు పోస్తున్న కాలంలో, రైతులంతా సంఘటితమై ఆంధ్ర మహాసభ, కమ్యూనిస్టుల నాయకత్వం



అండతో కదులుతున్న సందర్భంలో, దొర అహంకారానికి, అరాచకాలను అడ్డుకొని విముక్తి కలిగించాలని సాయుధ పోరాటానికి నడుము కట్టి, తుపాకి చేతబట్టి నడిచిన వీరనారి. సాయుధ పోరాట చరిత్రలో వారి ప్రస్థానం చిరస్మరణీయం. ఆంధ్రమహాసభలో భాగస్వామ్యామై, కదిలిన ధీరవనిత. మహిళా హక్కుల కోసం ఉద్యమాలు సాగించింది. ప్రజలందరి బాగు కోరే వ్యవస్థ రావాలని చివరి శ్వాస వరకు పోరాడి నిలిచి గెలిచింది. వారి జీవితమంతా చరిత్ర చెరిపేసిన చెరగని ముద్ర గా నిలిచిపోతుంది. ఈ నేలపై ఉద్యమిస్తున్న వారికి ఆదర్శప్రాయురాలు అవుతుంది. ఉన్నతమైన విలువల కోసం పని చేసే నేటి తరానికి, భవిష్యత్ తరాలకు నిత్య స్ఫూర్తి దాయకంగా నిలిచిన విప్లవ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని కొనియాడారు ,ఈ కార్యక్రమం లో సిపిఎం నెక్కొండ ఏరియా కమిటీ సభ్యులు ఏనుగుతల నరేష్, కుక్కల రాజు, బోయిని నాగరాజు,గుళ్ళపల్లి స్వామి, కుక్కల రాజు, పెరుమళ్ళ మల్లారెడ్డి, గుళ్ళపల్లి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.


## కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో ప్రమాదం

**వాటర్ సంపులో పడి ఆర్టిజన్ కార్మికుడు మృతి**

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్10 :**
కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం కెటిపిపి లో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భూపాలపల్లి మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన తూండ్ల సురేష్ (34) వాటర్ సంపులో పడి మృతి చెందాడు. గణపురం ఎస్ఐ రేఖ అశోక్ కథనం ప్రకారం గత 15 సంవత్సరాలుగా చెల్పూర్ కేటీపిపి లో గ్రేడు ఆర్టిజన్ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్న సురేశ్ విధి నిర్వహణలో భాగంగా మంగళవారం రాత్రి 8 గంటల సమయంలో నైట్ షిఫ్ట్ డ్యూటీ చేయడానికి వెళ్లిన క్రమంలో డ్యూటీలో భాగంగ రాత్రి సమయంలో వాటర్ సంపు లోని వాటర్, బాటం యాష్ లెవెల్ చూస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారీ వాటర్ సంపు లో పడి మృతి చెందడం జరిగిందని. ఎస్ఐ తెలిపారు మృతునికి ఈత రాకపోవడంతో మృతి చెందాడని మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు ప్రారంభించారు. సురేష్ కు కుమారుడు









కుమార్తె ఉన్నారు.

## బీసీ ల రాజ్యాధికారం కోసం పోరాడిన బీఎస్పీ

**టేకుమట్ల సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి న్యూస్:**



బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఈసీ సమావేశం టేకుమట్ల మండల కేంద్రంలో భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మాన్యవర్ కాన్షిరాంఆలోచన విధానాన్ని వాళ్ళ ఆశయాలను ముందుకు తీసుకుపోవడానికి మిషనరీ పని విధానంతో బహుజన సమాజ్ పార్టీ ని భూపాలపల్లి జిల్లాలో బలోపేతం చేస్తున్న ట్టు బిక్షపతి గౌడ్ అన్నారు స్థానిక సంస్థల్లో 42% బీసీలకు రిజర్వేషన్ అనేది కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ ఆడుతున్న దొంగ నాటకాలను బహుజన సమాజం (బీసీ ఎస్సీ ఎస్టీ) మైనార్టీ సమాజం అప్రమత్తంగా ఉండాలని కోరారు.ఈ సందర్భంగా బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర మాజీ ఈసీ నెంబర్ సంగీ రవి మాట్లాడుతూ పరమ పూజ్య డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆర్టికల్ 340 ప్రకారం బీసీలకు రాష్ట్రపతి ఆమోదం తో కాక కాలెల్కర్ మొదటి కమిషన్ విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాల్లో బీసీలు వెనుకబడి ఉన్నారు 56% బీసీలు ఉన్నారు అని చాలా స్పష్టంగా ఇచ్చిన రిపోర్ట్ ను తుంగలో తొక్కిన పార్టీ కాంగ్రెస్ పార్టీ బిందెశ్వరిప్రసాద్ మండల్ కమిషన్ రిపోర్ట్ సామాజిక విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలు బీసీలు వెనుకబడి ఉన్నారని కమాండల్ యాత్ర బిజెపి ఎల్ కె అద్వానీ నాయకత్వంలో బీసీలకు వచ్చిన హక్కులను అడ్డుకున్న పార్టీ భారతీయ జనతా పార్టీ అని వారు దుయ్యబట్టారు.ఈ సందర్భంగా కొయ్యడ దామోదర్ మాట్లాడుతూ ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్ పేరుమీద మూడు శాతం కూడా లేని అగ్రవర్ణ పేదలు 10 శాతం రిజర్వేషన్ తీసుకోవడం దుర్మార్గం 56శాతం ఉన్న బీసీ లకు 42% స్థానిక సంస్థ ల్లో రిజర్వేషన్లను అడ్డుకోవడం సిగ్గుచేటు బీసీల హక్కుల కోసం బీసీ రాజ్యాధికారం కోసం బహుజన్ సమాజ్ పార్టీ తప్ప ఏ పార్టీకిచిత్తశుద్ధి లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జ్ బచ్చల రామస్వామి జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి రమేష్ గౌడ్ జిల్లా ఈసీ మెంబర్ కోడెపాక విజయ నియోజకవర్గ కార్యదర్శి పుల్యాల భగత్ రాజ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి**



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్10:**
గణపురం మండలంలోని కుందూరు పల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు శెట్టి మధు ప్రమాదవశాత్తు చనిపోగా విషయం తెలుసుకున్న భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి వారి ఇంటికి చేరుకొని శెట్టి మధు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం గొల్లపల్లి గ్రామానికి చెందిన గుండా సుమన్ తండ్రి బుచ్చి రాములుమరణించగావారికుటుంబసభ్యులనుపరామర్శించారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట గణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోల్సని లక్ష్మీ నరసింహారావు, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు తోట మానస-శ్రీనివాస్, పెంచాల రవీందర్, చింటూ హాఫిజ్ వాజిత్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు..

## పురుగుల మందు తాగి యువకుడు ఆత్మహత్య

**మహాముత్తారం,సెప్టెంబర్ 10.** ప్రజాజ్యోతిఃపురుగుల మందు తాగి యువకుడు మరణించిన ఘటన మండల కేంద్రములో జరిగింది.పోలీసుల కథనం ప్రకారం మహాముత్తారం గ్రామానికి చెందిన కావటి దేవేందర్ (33) మద్యానికి బానిసైనాడు.ఈక్రమంలో జీవితంపై విరక్తి చెంది సోమవారం గడ్డి మందు త్రాగగా గమనించిన కుటుంబ సభ్యులు భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ కావటి దేవేందర్ బుధవారం మరణించారు.మృతుని భార్య కావటి ప్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ రాజయ్య తెలిపారు.మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.



## అంగన్వాడి గుడ్లు తిని బాలింతకు తీవ్ర అస్వస్థత

### అధికారుల నిర్లక్ష్యమే

### అధికారుల తనిఖీలు లేకపోవడమే ఇందుకు కారణమా?

### అంతా "మామూలే" కావచ్చనే విమర్శలు

**మహాముత్తారం,సెప్టెంబర్ 10 ప్రజాజ్యోతి :** మండలంలోని ఒక గ్రామానికి చెందిన బాలింత అంగన్వాడి కేంద్రంలోని గుడ్లు తిని తీవ్ర అస్వస్థతతో బాధపడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం.మొదటిగా జిల్లా కేంద్రంలోని ఒక ప్రముఖ హాస్పటల్ లో చికిత్స పొందుతున్న క్రమంలో పరిస్తితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హన్మకొండలోని ప్రముఖ హాస్పటల్ లో చికిత్స పొందుతున్నట్లు సమాచారం.అధికారుల పర్యవేక్షణ తనిఖీలు లేవనే గుసగుసలు వినిపిస్తున్నాయి.పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలంటేనే తలిదండ్రులు భయపడుతున్నారు. సంబంధిత అధికారులకు తెలిసినప్పటికీ కూడా నామమాత్రపు తనిఖీలు చేసి గుప్పుచప్పుడు కాకుండా ఉన్నట్లు తెలుస్తుంది.గత శుక్రవారం ఓ అంగన్వాడి కేంద్రం గుడ్లు తిని నానా అవస్థలకు గురి అయినట్లు సమాచారం,బాలింతలకు కిషోరా పిల్లలకు అందించే పౌష్టికాహారం బలమృతం గుడ్లు పాలు తనిఖీ చేసిన తర్వాతే అందించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా వీరనారి తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు.



**రాయపర్తి సెప్టెంబర్ 10 ప్రజా జ్యోతిః** భూమికోసం నీకోసం పేద ప్రజల విముక్తి కోసం నిజాం నవాబులను ఎదిరించిన వీర నారి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు.వరంగల్ జిల్లా రాయపర్తిపాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశశ్విని ఝాన్సీ రెడ్డి,టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వీరనారిచాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకల్లో భాగంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించిన తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోత్ హమ్యా నాయక్.ఈ సందర్భంగా ఈ సందర్భంగా జాటోత్ హమ్యా నాయక్ మాట్లాడుతూ మహిళా ధీరత్వానికి ప్రతిక చాకలి ఐలమ్మ అనీ,తొలి భూ పోరాటానికి నాంది పలికిన విప్లవ నిప్పుకణిక,భూమి కోసం,భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం తిరుగుబాటు చేసి ప్రజా వ్యతిరేక పాలనపై దండెత్తిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాయపర్తి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ రమేష్,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బొమ్మర కళ్యాణ్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉల్లెంగల యాదగిరి, గారే బిక్షపతి,ఉల్లెంగల నరసయ్య మరియు మండల ముఖ్య నాయకులు స్థానిక నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

## నిర్దేశించిన లక్ష్యాల మేరకు రుణాల మంజూరు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు పూర్తిస్థాయిలో సహకరించాలని, ప్రాధాన్య రంగాలకి ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన లక్ష్యాలను సాధించడానికి బ్యాంక్ అధికారులు దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీసీ హాల్ లో బ్యాంక్ మేనేజర్లు, వివిధ బ్యాంక్ కంట్రోలర్లతో కలిసి బ్యాంక్ రుణాల వివరాలు, ప్రభుత్వ పథకాల అనుసంధానంపై సమీక్ష నిర్వహిస్తూ డీసీసీ%–%డీఎల్ఆర్సీ సమావేశం జరిగింది. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్తో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఈ సమావేశంలో పాల్గొని, బ్యాంకుల ద్వారా ప్రభుత్వ పథకాల అమలును సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, రైతులకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. కోటి మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా మహిళా సంఘాలకు మరింత రుణాలును అలాగే ముద్ర, గృహ, పీఎం స్వనిది రుణాలను ఇవ్వాలని సూచించారు. మున్సిపాలిటీ లెవల్ లో మేళాలను నిర్వహించి వీధి వ్యాపారులకు వారి జీవనోపాధికై ఆర్థిక భరోసా ని అందించాలన్నారు. మత్స్యకార సంఘాలకు రుణాలను పెంచాలని, పశుసంవర్ధక, హస్తకళల రంగాలకు కూడా రుణాలు ఇవ్వాలని ఆయన కోరారు. పీఎం కుసుం, ఇందిరా మహిళా శక్తి వంటి పథకాల అమలులో బ్యాంకులు సహకరించాలని





ఆదేశించారు. జిల్లా వార్షిక క్రెడిట్ ప్లాన్ 2025%–%26 ప్రకారం మొత్తం లక్ష్యం రూ. 5432.14 కోట్లు కాగా, జూన్ 2025తో ముగిసిన త్రైమాసికంలో రూ.1206.88 కోట్లు సాధించనట్లు తెలిపారు. పంట రుణాల కింద రూ.398.18 కోట్లు, మహిళా సంఘాలకు రూ.107.41 కోట్ల రుణాలు ,వ్యవసాయ రుణాలు మొత్తం రూ.757.63 కోట్లు, ప్రాధాన్య రంగ రుణాలు రూ.897.83 కోట్లు, అప్రాధాన్యత రంగానికి రూ.309.05 కోట్లు మంజూరయ్యారన్నారు. బ్యాంక్ ల పరిధిలో ఎన్ఎఫ్ బిఎస్ పథకం మీద విస్తృత అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో చేపట్టే వివిధ సామాజిక కార్యక్రమాలల్లో బ్యాంక్ అధికారులు కూడా భాగస్వామ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో వసంత, ఎల్డీఎం మూర్తి, ఆర్బీఐ ఏజీఎం యశ్వంత్ సాయి, నాబార్డ్ ఏజీఎం రవి, డీపీఓ అంబికా సోనీతో పాటు వివిధ బ్యాంకుల మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బండవుతాపురం కట్ట కాలువకు శాశ్వత మరమ్మతులు: ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు హామీ

**వర్ధన్నపేట. సెప్టెంబర్ 11 (ప్రజా జ్యోతి) :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట నియోజకవర్గంలోని బండవుతాపురం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు తెగిపోయిన కట్ట కాలువను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇరిగేషన్ శాఖ అధికారులు ఉన్నారు.కాల్వ తెగిపోవడం వల్ల రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గమనించిన ఎమ్మెల్యే నాగరాజు , ఇరిగేషన్ శాఖ అధికారులకు తక్షణమే మరమ్మతు పనులు ప్రారంభించి నీటి సరఫరాను తిరిగి ప్రారంభించాలని ఆదేశించారు. రైతులు, గ్రామస్థులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా అత్యవసరంగా పనులు పూర్తి చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, కొణాచలం నుండి వర్ధన్నపేటలోని అతి పెద్ద చెరువు అయిన కొనారెడ్డి చెరువుకు వచ్చే కట్ట కాలువకు శాశ్వత మరమ్మతులు చేయిస్తామని హామీ ఇచ్చారు. ఈ చెరువు ద్వారా సుమారు 2,000 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందుతుందని, కాలువ తెగిపోవడం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిపై వెంటనే స్పందించి, వీలైనంత త్వరగా పూర్తి స్థాయిలో పనులు చేపట్టి, బండవుతాపురం రైతుల పొలాల వద్దకు వెళ్ళేందుకు ఒక



బ్రిడ్జి మార్గాన్ని కూడా ఏర్పాటు చేయిస్తానని ఆయన అన్నారు. ఎమ్మెల్యే నాగరాజు గారి హామీకి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.అంతేకాకుండా, యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే నాగరాజు కోరారు. గతంలో కేంద్ర ప్రభుత్వం ఇతర దేశాల నుండి యూరియాను సరైన సమయంలో దిగుమతి చేసుకోకపోవడం వల్ల ఇబ్బందులు తలెత్తాయని, అయితే ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సకాలంలో స్పందించి రైతులకు యూరియాను అందిస్తున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరియు అధికారులు పనుల పురోగతిపై సమీక్షించారు.

## పేద కుటుంబాల కూతుళ్ల పెళ్లిళ్లకు ప్రభుత్వ ఆర్థిక సహాయం

**పాలకుర్తి సెప్టెంబర్ 10 / ప్రజా జ్యోతి /** పేద కుటుంబాల కూతుళ్ళ పెళ్లిళ్లకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ గా ఆర్థిక సహాయం అందిస్తుందని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు రూ 56,06,496 విలువైన చెక్కులను బుధవారం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో పేద కుటుంబాల తల్లిదండ్రు లకు ఆడపిల్లలు ఆర్థికమైన భారం కాకుండా ప్రభుత్వ ఆర్థిక సహాయం గా కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం తో ప్రతి కుటుంబం ఆత్మగౌరవంతో జీవించేందుకు తోడ్పడు తుందని తెలిపారు. ప్రజల అభివృద్ధి కి సంక్షేమ పథకాలు ప్రజా ప్రభుత్వ లక్ష్యమని



తెలిపారు. పేద ప్రజలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మంజుల భాస్కర్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, ఎర్రబెల్లి రాఘవరావు, మాజీ సర్పంచ్ యాకాంతరావు,జలగం కుమార్, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, మాజీ ఎంపీపీ శ్రీనివాస్, బండపల్లి వెంకన్న, పెనుగొండ రమేష్, మణెమ్మ, మొలుగూరి యాకయ్య, గోనె మహేందర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, మహిళా, యువజన నాయకులు,అధికారులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర్లపల్లిలో గ్రామ గ్రామైఖ్య భవనం మంజూరు చేయాలి

**- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు వినతి పత్రం ఇచ్చిన మహిళలు..**



**ప్రజాజ్యోతి కొత్తపల్లి గోరి సెప్టెంబర్ 10:**
మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో గ్రామ గ్రామైఖ్య భవనం మంజూరు చేయాలని కోరుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు శివమణి గ్రామైఖ్య మహిళలు ఈరోజు బుధవారం తమ వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామంలో మొత్తం 25 సంఘాలు 320 మంది సభ్యులు ఉన్నారని, ప్రతి నెల సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి గది లేకపోవడం ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యేకు సభ్యులు తెలిపారు. కాగా, ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. త్వరలోనే భవనం మంజూరు ఇచ్చి శంకుస్థాపనకు మళ్ళీ వెంకటేశ్వర్లపల్లి గ్రామానికి వస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

## అనుమానాస్పద మృతి కేసును 48 గంటలలో చేందించిన పోలీసులు

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామంలో దుర్గం అశోక్(40) అనుమానాస్పద మృతి కేసును 48 గంటలలో పోలీసులు ఛేదించారు. మద్యానికి బానిసై ఆన్ లైన్ బెట్టింగులకు పాల్పడుతూ డబ్బులు పోగొట్టుకున్న అశోక్ తరచూ తల్లితండ్రులతో గొడవ పడుతూ ఉండేవాడు.కోపం పెంచుకున్న తండ్రి ఇద్దరు కుమారులతో కలిసి మహేష్ మెడకు ఉరివేసి చంపి కార్ డ్రైవర్ సహాయంతో తన ఇంట్లో పడేసి ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు.పోలీసులకు దొరికిపోతామనే భయంతో మధ్యవర్తి సహాయంతో ములుగు సిఐ దారం సురేష్ ముందు నలుగురు నిందితులు లొంగిపోయారు. కాగా బుధవారం వెంకటాపూర్ పోలీసులు నలుగురు నిందితులను కోర్టులో హాజరు పరిచినట్లు ములుగు సిఐ దారం సురేష్,వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు తెలిపారు.




## మాజీ జెడ్పిటిసిని పరామర్శించిన చల్లా



**పరకాల, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి):**
కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పరకాల మాజీ జడ్పిటిసి సిలివేరు మొగిలిని బుధవారం రోజున పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా మొగిలి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.మెరుగైన వైద్యం అందేలా చూడాలని మాజీ ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు.మొగిలి కుటుంబానికి అన్నివిధాల ఆదుకుంటామని చల్లా ధర్మారెడ్డి తెలిపారు.

# ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు ఇవ్వాలి

**- సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును మరల పున: సమీక్షించుకోవాలి**

**- సామాజిక విశ్లేషకుడు కుమార్ పాడ్య**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ఉపాధ్యాయులు సర్వీస్ లో కొనసాగాలన్న ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)పాసై ఉండాలని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలోఉపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్త పరుస్తున్నారు.ఐదు సంవత్సరాలలోపు సర్వీస్ ఉన్న ఉపాధ్యాయులకు ఈ నిబంధనలు వర్తించవని, కానీ ప్రమోషన్ కావాలంటే మాత్రం టెట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధిస్తేనే ప్రమోషన్ వస్తుందని సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం సమంజసం కాదని మేధావులు విద్యావేత్తల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.గత మూడు దశాబ్దాల నుండి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూ అప్పుడు ఉన్న సిలబస్ పై కుస్తీ పట్టి డిస్టిక్ సెలక్షన్ కమిటి(డిఎస్సీ)లో మంచి మార్కులతో ఉత్తీర్ణతలై ర్యాంకులు సాధించి ఉద్యోగాలు పొందారు. ఉపాధ్యాయులు వివిధ డిపార్ట్మెంట్ పరీక్షలలో ఉత్తీర్ణతలు సాధిస్తే గతంలో ప్రమోషన్ పొందారు.కానీ దానికి విరుద్ధంగా వారు ఇప్పుడు టెట్ పాస్ కావాలంటే చాలా కఠినమైన ప్రశ్నలు పరీక్షలో ఇస్తూ రెండేళ్లలోపు ఉత్తీర్ణత సాధించకుంటే ఉపాధ్యాయ ఉద్యోగం నుండి తీసేస్తామని అనడం సరైన పద్ధతి కాదని,జీవశాస్త్రం బోధించే ఉపాధ్యాయులు వారికి సంబంధంలేని గణితానికి సంబంధించిన 60 మార్కులకు సమాధానాలు రాయడం, అదేవిధంగా సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులు తెలుగు పాఠాలకు సంబంధించిన 60 మార్కులకు సమాధానాలు రాయడం ఏంటో విడ్డూరంగా ఉందని అన్నారు.కనుక తక్షణమే సుప్రీంకోర్టు పున:పరిశీలించి గతంలో ఉపాధ్యాయ ఉద్యోగాలు పొందిన ఉపాధ్యాయులను మినహాయింపు ఇస్తూ భవిష్యత్తులో ఉపాధ్యాయులుగా వచ్చే అభ్యర్థులకు టెట్,డిఎస్సీలో వచ్చే మార్కులతో మెరిట్లో ఉన్న అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తున్నారని పేర్కొన్నారు.కాబట్టి అదేవిధంగా దీనిని కొనసాగించాలని కోరుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2012వ సంవత్సరంలో టెట్ ఉత్తీర్ణత పరీక్షను ప్రారంభించి తెలంగాణ రాష్ట్రంలో గతంలో నిర్వహించిన పరీక్షల యొక్క ఉత్తీర్ణత శాతం కూడా గణనీయంగా తగ్గుతూ వస్తుందన్నారు. భావిభారత పౌరులను తీర్చిదిద్దే ఉపాధ్యాయులకు కఠినమైన పరీక్షలు పెట్టడం సమంజసం కాదని,ఇటీవల ఇచ్చిన సుప్రీంకోర్టు తీర్పును మరోసారి పున:సమీక్షించి మినహాయింపు ఇవ్వాలని కోరారు.

# పేద ప్రజల భూహక్కుల కోసం పోరాడి సాధించిన చాకలి ఐలమ్మ



**పాలకుర్తి సెప్టెంబర్ 10 / ప్రజా జ్యోతి /**
పేద ప్రజల భూ హక్కుల కోసం పోరాడి సాధించిన వీర వనిత చాకలి ఐలమ్మ ని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన అనంతరం పసునూరి నవీన్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల్లో జన్మించిన చిట్యాల ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో భూ హక్కుల సాధన కోసం రజాకార్ల దౌర్జన్యాలకు ఎదురు తిరిగి పోరాడిన వీర వనిత ఐలమ్మని తెలిపారు. ఐలమ్మ పోరాడు స్ఫూర్తిని భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వ పాలనలో మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కు చాకలి ఐలమ్మ వేసే మార్కెట్ అని నామకరణం చేసిన ఘనత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు దక్కిందని తెలిపారు. చాకలి ఐలమ్మ పాలకుర్తి నియోజకవర్గం లో జన్మించడం గొప్ప వరమని, ఎంతోమంది మేధావులు, కవులు జన్మించిన చరిత్ర పాలకుర్తి గడ్డకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎల్లయ్య, కడుదుల కరుణాకర్ రెడ్డి, పాము శ్రీను, ముస్కు రాంబాబు, బానోతు యాకోబు, మహేందర్, ఇమ్మడి ప్రకాష్, కత్తి సైదులు, తాడేవు రవి లాకవచ్చు సురేషు కోల నారాయణ నాగరాజు రాజపాక శ్రీను జలగం ఐలయ్య మెరుపు పెద్దాపురం వేల్పుల సోమనర్సయ్య గడ్డం హరి, గూడా దామోదర్ బెల్లి యుగంధర్ ముత్యాలు కీర్తి రాజు కమల్, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు





**భీమదేవరపల్లి సెప్టెంబర్10( ప్రజాజ్యోతి) :**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం మండలంలోని ముల్కనూర్ అమరవీరుల స్థూపం వద్ద వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్థానిక నాయకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికిపూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నాంది పలికిన వీర వనిత ఐలమ్మ ని, ఐలమ్మ పోరాట స్ఫూర్తిని నేటి యువతరం కొనసాగించాలని అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఆంధ్ర మహాసభ నాయకత్వంలో ఎర్రజెండా నీడన తెలంగాణ సాయుధ పోరాటాన్ని నిర్మించారని తెలిపారు. వీరవనిత ఐలమ్మని తెలిపారు. ఈ కార్యక్రమంలోతడగొని రాజన్న,తంగళ్లపెల్లి జంపన్న ,రజక సంఘం అధికార ప్రతినిధి గుడి కందుల తిరుపతి, మండల కార్యదర్శి రామారపు సాంబయ్య,గుడికందులవీరస్వామి,దున్నపోతుల కొమురయ్య,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంత రోడ్లకు మహర్దశ

**-భూపాలపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్న ఎమ్మెల్యే జీఎస్సార్..**

**-రూ.1475 లక్షలతో ఉమ్మడి రేగొండ మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే**

**ప్రజాజ్యోతి రేగొండ సెప్టెంబర్ 10:**
భూపాలపల్లి నియోజకవర్గంలోని అంతర్గత రోడ్లు,గ్రామీణ ప్రాంత రోడ్లను అభివృద్ధి చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని,నియోజకవర్గాన్నిరాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఈరోజు బుధవారం భూపాలపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి రేగొండ మండలంలోని వివిధ గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు.మొత్తం రూ.14 కోట్ల 75 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు.రేగొండ మండలం భాగిర్థిపేట గ్రామంలో ఊరకుంట మత్తడి నుండి వ్యవసాయ పొలాల వరకు రోడ్డు రూ.30 లక్షలు,గూడెపల్లి గ్రామంలో గూడెపల్లి నుండి పొనగండ్ల వరకు రోడ్డు నిర్మాణ పనులు రూ.160 లక్షలు,కొడవటంచ గ్రామంలో రూ.29 లక్షలతో కొత్తగా నిర్మించిన హెల్త్ సబ్ సెంటర్ ను ప్రారంభించారు.దమ్మన్నపేట గ్రామంలో పోచమ్మ ఆలయ నిర్మాణ పనులకు రూ.4.95 లక్షలతో శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు,కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు.అనంతరం ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే



మాట్లాడారు.పార్టీలకతీతంగా అన్ని గ్రామాలను అభివృద్ధి పరచనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ప్రజాప్రతినిధుల సమన్వయంతో, ప్రజల భాగస్వామ్యంతో సీఎం నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అభివృద్ధి చేయడానికి దోహదపడుతుందని తెలిపారు.ఈ పనులు నాణ్యతతో పాటు సకాలంలో పూర్తయ్యేలా కాంట్రాక్టర్లుగుత్తేదారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశించారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేస్తూ,ప్రతి గ్రామంలో సమగ్రాభివృద్ధి సాధించడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు.

# జిల్లాలో అంగన్‌వాడి గ్రామ పంచాయతి భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**-కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు**

**-జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి):** జిల్లాలో అంగన్ వాడి కేంద్రాలు గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో రెవెన్యూ,పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్, మహిళా సంక్షేమ, డిపిఓ, డిఆర్డీఓ, టీడబ్ల్యూ ఐడిసిలతో అంగన్ వాడి, గ్రామ పంచాయతి భవనాల నిర్మాణ ప్రగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భవనాల నిర్మాణం లోపాలు లేకుండా నాణ్యతతోపాటు వేగం కూడా పెంచాలని సూచించారు. పనుల పురోగతి వివరాలను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.నిర్మాణంలో వేగం పెంచాలని, కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. అంగన్ వాడి, వైద్య, పాఠశాలల్లో మరమ్మతులు చేపట్టేందుకు ఇంజినీరింగ్ అధికారులు ప్రతిపాదనలు ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,



డిఆర్డీఓ బాల కృష్ణ, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, మహిళా సంక్షేమ అధికారి మల్లీశ్వరి, డివిజనల్ పంచాయతి అధికారి వీరభద్రయ్య, టిజి డబ్ల్యూఐడిసి డిఈ జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కరాజుపల్లి గ్రామ పంచాయతీని సందర్శించిన అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్

**రెయిన్‌బో యూత్ అసోసియేషన్ కృషిని మెచ్చుకున్న అదనపు కలెక్టర్**



**తరిగొప్పుల సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):**
మండలంలోని అక్కరాజుపల్లి గ్రామాన్ని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించారు. గ్రామ పంచాయతీలోని ప్రతి రికార్డును పరిశీలించి, సక్రమంగా నిర్వహిస్తున్నందుకు అభినందించారు. పంచాయతీ కార్యదర్శి రత్న కారోబార్ అక్తర్ పనితీరు పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేశారు.అదేవిధంగా గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన బాలవికాస వాటర్ ప్లాంట్ గురించి తెలుసుకున్నారు. రెయిన్‌బో యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ ద్వారా కేవలం 5 రూపాయలకే 20 లీటర్ల తాగునీరు అందిస్తున్నట్లు అధికారులు వివరించారు. ప్లాంట్ ముందు ఏర్పాటు చేసిన ఇంకుడు గుంత ను చూసి పింకేష్ కుమార్ రెయిన్బో రెయిన్బో సభ్యులను అభినందించారు.గ్రామ పరిశుద్ధంపై కూడా అధికారులు దృష్టి సారించారు. పంచాయతీ పరిసరాలు శుభ్రంగా ఉండడం పట్ల సంతృప్తి వ్యక్తం చేసి, ఈ స్థాయిని నిరంతరం కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డీపీవో స్వరూప రాణి, ఎంపిడిఓ దేవేందర్ రెడ్డి, ఎంపివో మాలతి, పంచాయతీ సెక్రటరీ రత్నా, కారోబార్ అక్తర్, బాలవికాస అధ్యక్షుడు అంకం రాజు తో పాటు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



# చెల్పూర్ లో భారీగా గుట్కా అంబర్ ల పట్టివేత

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్10:** గణపురం మండలంలోని చెల్పూర్ గ్రామంలో బుధవారం భారీగా గుట్కా అంబర్ ప్యాకెట్లను భూపాలపల్లి సిసిఎస్ పోలీసులు పట్టుకున్నారు. లక్షల విలువ చేసే అంబర్ ప్యాకెట్లను గణపురం పోలీస్ స్టేషన్ కు తరలించారు. సిసిఎస్ పోలీసులు పట్టుకున్న అంబర్ గుట్కా ప్యాకెట్ల విలువను అంచనా వేసి కేసు నమోదు చేయనున్నట్లు గణపురం ఎస్ఐ రేఖ అశోక్ తెలిపారు.



# గణపురం గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్10:**
గణపురం శాఖ గ్రంథాలయానికి ఉపాధ్యాయులు తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర అధ్య క్షులు కామిడి సతీష్ రెడ్డి రూ. 3 వేల విలువైన వివిధ రకాల పుస్తకాలు కొనుగోలు చేసి గ్రంథ పాలకులు మురళి అనిత కి అంద చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యా అకాడమిక్ మానిటరింగ్ అధికారి కే లక్ష్మణ్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని స్వాతంత్రోధ్యమం లో గ్రంథాలయాల పాత్ర ఎనలేనిది అని అన్నారు ఉపాధ్యాయులు కామిడి సతీష్ రెడ్డి గతంలో కరకపల్లి పాఠశాలలో అనేక ఏళ్లు పనిచేశారని గణపురం గ్రంథాలయం మీద ఉన్న అభిమానం తో స్వంతంగ పుస్తకాలు కొనుగోలు చేసి అందించడం అభినందనీయం అన్నారు ప్రతీ ఒక్కరు గ్రంథాలయం కు వచ్చి పుస్తకాలు చదివి ఉత్తమ పాఠకులుగా ఎదగాలని అన్నారు పుస్తక ప్రియులు సతీష్ రెడ్డి ని స్ఫూర్తిగా తీసుకుని గణపురం గ్రంథాలయానికి తమ వంతుగా పుస్తకాలు బహుకరణ చేయాలని గ్రంథాలయాన్ని కాపాడుకోవాలని అన్నారు ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయ మిత్రులు సామంతుల వీరన్న పాకాల శ్రీనివాస్ రెడ్డి అనిల్ కుమార్ నల్ల శ్రీధర్ రెడ్డి వెంగళ శ్యామ్ కుమార్ గురు తేజ యుగంధర్ లు పాల్గొన్నారు.

# సింగరేణి జిఎంను మర్యాదపూర్వకంగా కలిసిన

**బిజెపి మండల అధ్యక్షుడు**

**ఊర నవీన్ రావు**

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్10 :**భూపాల్ పల్లి సింగరేణి ఆఫీసులో సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు ఊర నవీన్ రావ్ గణపురం మండలంలో భారీ వర్షాలకు గుంతలు పడ్డ రోడ్లు చెరువు కట్టలు ధ్వంసాము అయినాయి అప్పయ్యపల్లి నగరంపల్లి రోడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యింది అలాగే గణపురం మండలం లో ఇందిరమ్మ ఇళ్లకు ఓసి త్రీ లోని మట్టిని ఇవ్వాలని కోరడం జరిగింది సానుకూలంగా స్పందించిన జీఎం ఇందిరమ్మ ఇళ్ల లిస్టు మాకు పంపిస్తే మేము ఎంక్వయిరీ చేసి మట్టి ఇస్తామని చెప్పారు జిఎం గారికి గణపురం మండల బిజెపి పార్టీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.







## మిషన్ భగీరథ కార్మికుల ధర్నాకు మద్దతు తెలిపిన

### భూపాల్ పల్లి తీన్మార్ మల్లన్న టీం

### అధ్యక్షులు కాముటం రవి పటేల్

**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్10:** గణపురం మండలం మిషన్ భగీరథ కార్మికుల సమస్యల కొరకు వారు బుధవారం తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ నీ సంప్రదించడం జరిగింది వారి సమస్యలు యాజమాన్యాలు వెంటనే పరిష్కరించాలని వారికి ఉన్న సమస్యలు ఉద్యోగ భద్రత హెల్త్ కార్డులు సకాలంలో జీతాల చెల్లింపు



అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే ప్రమాద బీమా ఇంక్రిమెంట్స్ బోనస్ లు వారం తపు సెలవులు పండగ సెలవులు ఐడి కార్డ్స్ జీతం పే స్లిప్పు లు డ్యూటీ టైమింగ్స్ జీతాల పెరుగుదల ఇలాంటి అంశాల మీద ధర్నా చేస్తున్నారు కావున బుధవారం నుండి మిషన్ భగీరథ వాటర్ నిలిపివేసి వారు మిషన్ భగీరథ ఆఫీస్ ముందు ధర్నాకు కూర్చోవడం జరిగింది వారి యొక్క ధర్నాకు మద్దతుగా తీన్మార్ మల్లన్న బీసీ పొలిటికల్ జేఏసీ జిల్లా ఇన్చార్జ్ రవి పటేల్ మద్దతు తెలిపారు అనంతరం రవి పటేల్ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం కూడా మేము మిషన్ భగీరథ కార్మికులతోనే వారి సమస్యల మీద పోరాటం చేస్తున్నాము ఎల్లవేళలా వారి సమస్యలకు పరిష్కార దిశగా మేము అండగా ఉంటామని యాజమాన్యాలు పట్టుదలకు పోకుండా కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రవి పటేల్ డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల వారితో కలిసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేయడం జరుగుతుందని యాజమాన్యాలను రవి పటేల్ హెచ్చరించరు.

## మంత్రి సురేఖను కలిసిన దసరా ఉత్సవ కమిటీ సభ్యులు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** నగరంలో కరీమాబాద్, ఉర్సు దసరా ఉత్సవ కమిటీ సభ్యులు రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ మరియు అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖను బుధవారం నగరంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కమిటీ గౌరవ అధ్యక్షులు గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో మంత్రి కొండా సురేఖకు దసరా ఉత్సవ ఆహ్వాన పత్రిక అందించి అనంతరం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ బాధ్యులు మాట్లాడుతూ ఉర్సుగుట్ట వద్ద అత్యంత వైభవంగా నిర్వహించే సద్దుల బతుకమ్మ మరియు రావణవధ దసరా ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రభుత్వపరంగా దసరా ఉత్సవాల విజయవంతానికి కృషి చేస్తానని అందుకు కావలసిన ఏర్పాట్ల గురించి ఆయా శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని తెలిపారు. అనంతరం ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు గోపాల నవీన్ రాజును శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్ బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసూదన్, ఉపాధ్యక్షులు గోనే రాంప్రసాద్, దామరకొండ వెంకటేశ్వర్లు, కత్తెరసాల వేణు, బత్తిని అఖిల్ గౌడ్, కార్యదర్శులు పూదరి అజయ్, బిట్ల క్రాంతి, సంయుక్త కార్యదర్శులు నాగపురి మహేష్, నరిగ శీను, గట్టు గోవర్ధన్, నాగపురి సంతోష్, బొల్లం మధు, బత్తిని రంజిత్, కస్తూరి వంశీ, మరియు కార్యవర్గ సభ్యులు గట్టు రమేష్, భైరగోని మనోహర్, వై కృష్ణ, శ్రీరాముల చరణ్, కత్తెరసాల శ్రీధర్, పి నరేందర్, నాగపురి అరుణ్, ఎం సాయి, బత్తిని సంతోష్, మోడం రాజశేఖర్, నందగిరి క్రాంతి, జయ మహేష్, అక్తర్, షేర్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పీఎఫ్ జవాన్లకు ఆరోగ్య అవగాహన సదస్సు

**- వరంగల్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సిఆర్పీఎఫ్ 39 బెటాలియన్ లో సిపిఆర్(బేసిక్ లైఫ్ సపోర్ట్)పై సదస్సు నిర్వహణ**

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా ఇంచర్లలోని సిఆర్పీఎఫ్ 39 బెటాలియన్ క్యాంపస్‌లోని జవాన్లకు వరంగల్ మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కార్డియాలజిస్ట్ డాక్టర్ షఫీ పాలగిరి ప్రత్యేకంగా పాల్గొని గుండె సంబంధిత సమస్యలు ఆపదలో ఉన్నప్పుడు సిపిఆర్ చేసి ప్రాణాలను ఏవిధంగా కాపాడవచ్చో జవాన్లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఈ శిబిరంలో బెటాలియన్ సిబ్బందికి అదనంగా హృదయ సంబంధిత వ్యాధుల నివారణ, ఆరోగ్యకరమైన



జీవనశైలి పాటించడం, ముందస్తు జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మెడికవర్ హాస్పిటల్ ప్రతినిధులు మాట్లాడుతూ.. సైనిక సిబ్బందికి ఆరోగ్య పరిరక్షణ అత్యంత ముఖ్యమైందని, అందుకే సమాజానికి సేవచేస్తున్న వీరజవాన్ల ఆరోగ్యాన్ని కాపాడేందుకు మెడికవర్ తరచుగా ఇలాంటి శిబిరాలను నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఆర్పీఎఫ్ మెడికల్‌ఆఫీసర్ తారకేశ్వరి, మెడికవర్ హాస్పిటల్ మార్కెటింగ్ ఏజిఎం హరినాథ్, మార్కెటింగ్ మేనేజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 28 న పోపా పద్మశాలి ప్రతిభా పురస్కార్



**వరంగల్ సిటీ, సెప్టెంబర్10 (ప్రజాజ్యోతి):** పద్మశాలి ప్రతిభ పురస్కారాలు ఈ నెల 28 ఆదివారం నిర్వహిస్తున్నట్లు పురస్కారు కన్వీనర్ గోషికొండ సుధాకర్ తెలిపారు. బుదరవం నగరంలోని శివనగర్ లోని పోపా కార్యాలయంలో పోపా రాష్ట్ర అధ్యక్షులు శామంతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బిసి ఇంటలెక్చువల్ ఫోరమ్ రాష్ట్ర నాయకులు డాక్టర్ కూరపాటి రమేష్ పాల్గొని మాట్లాడుతూ పద్మశాలి విద్యార్థులలో ప్రతిభవంతులకు పురస్కారాలు ఇవ్వడం ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికి తీసి ప్రోత్సహించడం గొప్ప కార్యక్రమం అని కొనియాడారు. పోపా జిల్లా అధ్యక్షులు గుండు కామేశ్వర్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేది వరకు పదవ తరగతి, ఇంటర్, నీట్, ఎంసెట్, జేఈఈ, ఐఐటీ తదితర పరీక్షలలో ఉత్తమ మార్కులు పొందిన పద్మశాలి విద్యార్థినీ, విద్యార్థులు తమ ర్యాంక్ కార్డు, బయోడేటాలను కన్వీనర్ గోసికొండ సుధాకర్ 9390122559 పంపగలరని వారు తెలిపారు. పురస్కారంలో విద్యార్థులకు నగదు పారితోషికంతో పాటు, ప్రశంసాపత్రం మరియు మెమెంటో ఇవ్వబడుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడెపు శ్యామ్, 34 వ డివిజన్ పద్మశాలి అధ్యక్షులు కోడం ప్రతాప్, పెద్దురి పెద్దన్న, వొళ్ళలా రమేష్, కుడికాల సుధాకర్, మాటేటి అశోక్, సంతోష్, రాజగోవింద్, బైరీ శ్యామ్, మేరుగు సుభాష్, తుమ్మ రమేష్, గుండేటి సతీష్, చెన్నూరి రమేష్, వంగరి వేణు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### డీవైఎస్ఓ రఘు, ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య,



**గణపురం ప్రజాజ్యోతి సెప్టెంబర్10:** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య, డీవైఎస్ఓ చిర్ర రఘు గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ పీడీ కోసరి సరిత ఆధ్వర్యంలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి అండర్ 14-17 వాలీబాల్, కబడ్డీ, ఖో-ఖో క్రీడాకారుల ఎంపిక పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎంఈవో ఉప్పలయ్య, డీవైఎస్ఓ రఘు, ఎస్‌జీఎఫ్ జిల్లా సెక్రటరీ జయపాల్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో అవకాశాలు సాధించాలని రఘు ఆకాంక్షించారు. గ్రామీణ ప్రతిభను ప్రోత్సహించేందుకు ఇటువంటి క్రీడలు దోహదపడతాయని మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్ పేర్కొన్నారు.

పీడీ కోసరి సరితను హెచ్ఎం దేసు సతీష్ కుమార్ అభినందించారు. జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులకు భోజన వసతి కల్పించారు. క్రీడలు ప్రశాంతంగా జరిగాయి.

# అర్హులందరికీ విడతలవారీగా ఇండ్లు అందిస్తాం

## - 42వ డివిజన్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందించిన మంత్రి కొండా సురేఖ



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 10 (ప్రజాజ్యోతి):** విడతల వారీగా అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని మంత్రి కొండా సురేఖ తెలిపారు. బుధవారం నగరంలోని ఓసిటీ లో గల మంత్రి క్యాంపు కార్యాలయంలో 42వ వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ తో కలిసి డివిజన్ కు చెందిన 34 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందజేసినారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వలన నెరవేరుతుందని అన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రత్యేక దృష్టి సారించిందని అన్నారు. 42వ డివిజన్లో అర్హులైన మిగతా లబ్ధిదారులకు త్వరలోనే మంజూరు పత్రాలను అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన వారు వెంటనే పనులను ప్రారంభించుకోవాలని అన్నారు. 42వ డివిజన్ కార్పొరేటర్, డివిజన్ ఇందిరమ్మ కమిటీ చైర్ పర్సన్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ మా 42 వ డివిజన్లో సొంత స్థలం ఉండి ఇండ్లు లేని వారు ఇంకా చాలామంది అర్హులైన లబ్ధిదారులు ఉన్నారని వారందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని మంత్రి కొండా సురేఖని కోరగా, వెంటనే స్పందించిన మంజూరు చేస్తానని మంత్రి కొండ సురేఖ హామీ ఇచ్చినందున డివిజన్ ప్రజలందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోపాల నవీన్ రాజ్, డివిజన్ అధికారి ఆరోగ్యం, డివిజన్ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఎలుగు సాంబేశం, మజ్జిగ తిరుమల్, కందగట్ల హరిత లతో పాటు డివిజన్ నాయకులు బొలుగొడ్డు అనిల్, పాలకుర్తి సుమన్ మరియు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా జిపివోల కౌన్సిలింగ్

## 123 క్లస్టర్లకు 125 మంది జిపివోల కేటాయింపు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామపంచాయతీ పాలన ఆఫీసర్లు( జిపివోలు) క్లస్టర్లకు కేటాయింపు ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు పారదర్శకంగా నిర్వహించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని 123 క్లస్టర్లకు జిపిఓల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీతో అధికారులు చేపట్టారు. జిపివో పరీక్ష 128 మంది రాసి ఉత్తీర్ణులు కాగా వారికి క్లస్టర్ కేటాయింపు ప్రక్రియను కలెక్టరేట్ లో నిర్వహించారు. 123 క్లస్టర్లకు గాను 125 మంది జిపివో లను కౌన్సిలింగ్ ద్వారా కేటాయించారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ ఆధ్వర్యంలో సాగింది. 128 మందిలో ముగ్గురు విముఖత చూపించగా 125 మంది జిపివోలు కౌన్సిలింగ్ కు హాజరయ్యారు. 123 క్లస్టర్లకు కౌన్సిలింగ్ ద్వారా కేటాయించబడిన జిపివోలు కౌన్సిలింగ్ నిర్వహణ, కేటాయింపు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో డిఆర్ఓ వైవి గణేష్ తో పాటు కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్, కార్యాలయ సూపరింటెండెంట్ లు నాగరాజు, ప్రవీణ్ కుమార్, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




# వేం నరేందర్ రెడ్డిని కలిసిన రాజభద్రయ్య

**హసన్ పర్తి, సెప్టెంబర్-10(ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు బండెల రాజభద్రయ్య బుధవారం హైదరాబాద్ లోని వేం నరేందర్ రెడ్డి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి పూల బోకే అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య తనకు రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇచ్చుటకు



సహకరించాలని వేం నరేందర్ రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో మొదటి నుండి పార్టీ గెలుపు కొరకు పని చేసిన రాజభద్రయ్య లాంటి నాయకులకు తప్పకుండ నామినేటెడ్ పదవి వస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బొడ్డు ప్రసాద్, విష్ణు,యాకస్వామి, శ్రీనివాస్,మంచాల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

## -నివాళోర్పించిన టిబిసిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి వీరేశం



**సంగెం,సెప్టెంబర్10(ప్రజాజ్యోతి):** తెలంగాణ గడ్డలో భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని వీరేశం అన్నారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి దారి చూపిన వీరావనిత అని కొనియాడారు.వారి ఉద్యమ స్ఫూర్తితో ముందు నడుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వీర నారీ చాకలి ఐలమ్మ కు ఘన నివాళులు

**హనుమకొండ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి):** వీరనారీ చాకలి(చిట్యాల) ఐలమ్మ వర్ధంతిని హనుమకొండ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా ఘనంగా నివాళులు అర్పించారు. హనుమకొండ న్యూ శాయంపేట కూడలి సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, ఇతర అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు, కుల సంఘాల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాచిదేవ ట్రస్ట్ భవన్ లో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే, కలెక్టర్లు, అధికారులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు, బస్వరాజ్ కుమార్, చీకటి శారద ఆనంద్, మాచిదేవ ట్రస్ట్ మధు చందర్, వరంగల్ ఉమ్మడి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి చిట్యాల భిక్షపతి, కుల సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మకు ఎమ్మెల్యే నాయిని నివాళి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి):** చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శాయంపేటలోని ఐలమ్మ విగ్రహానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించారు. సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన త్యాగాలు మనం ఎప్పటికీ మరచిపోలేం. యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో పాల్గొనాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు, స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, కుమార్ యాదవ్, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి



పరకాల, సెప్టెంబర్ 10, (ప్రజా జ్యోతి): తెలంగాణలో తొలి భూ పోరాటానికి తెర లేపిన మహిళా ఉద్యమకారిణి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పరకాల మండల పరిషత్ కార్యాలయంలో యంపీడీఓ పెద్ది ఆంజనేయులు మరియు సిబ్బంది వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యాలయ పర్యవేక్షకులు సిహెచ్ శైలశ్రీ , ఏపీఓ ఇందిర కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జనని హాస్పిటల్‌లో వైద్యుల నిర్లక్ష్యం

ప్రాణాపాయ స్థితిలో పాప







**శిశువు అసాధారణ జననంతో బంధువుల ధర్నా...**

నర్సంపేట/ప్రజాజ్యోతి: నర్సంపేట పట్టణంలో జననీ నర్సింగ్ హోమ్ లో శిశువు అసాధారణంగా జన్మించడంతో బాధిత కుటుంబీకులు, బంధువులు ఆస్పత్రి ముందు ధర్నా చేపట్టిన ఘటన నర్సంపేట పట్టణంలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం... గీసుగొండ మండలం కొమ్మల దగ్గరలో గల సింగ్య తండాకు చెందిన బానోతు రమ్య నవీన్ దంపతులు గత తొమ్మిది నెలల నుండి నర్సంపేట పట్టణంలోని జననీ నర్సింగ్ హోమ్ లో వైద్య సేవలు పొందుతున్నారు. ప్రతీ నెల ఓపీ చూపెట్టుకోవడంతో పాటుగా అందులోనే స్కానింగ్ చేయించుకుంటున్నారు. శిశువును ఆరోగ్యంగా ఉన్నట్లు ఎలాంటి అవలక్షణాలు లేనట్లు డాక్టర్ నవత తెలిపినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ నెల 8వ తేదీన జననీ ఆస్పత్రిలో రమ్య ఆడ శిశువుకు జన్మనిచ్చింది. శిశువు అసాధారణంగా కంతితో పుట్టడంతో సదరు కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అనంతరం చికిత్స కోసం కే. ఎం.సీ కి రిఫర్ చేసినట్లు బాధితులు తెలిపారు. వారం తర్వాత తీసుకురావాలని అవకాశం ఫిఫ్టీ ఫిఫ్టీ అనిచెప్పడంతో పాప కుటుంబీకులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. నేపథ్యంలో సదరు జననీ నర్సింగ్ హోమ్ కి చేరుకున్నారు. డాక్టర్ నవత ను పరిస్థితి గురించి నిలదీయగా నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నట్లు ఆరోపించారు. ఆస్పత్రిలో ఉండాల్సిన రేడియోలజిస్ట్ సరిగ్గా విధులు నిర్వహించలేదని ఆరోపించారు. జననీ నర్సింగ్ హోమ్ పై , విధుల్లో నిర్లక్ష్యం వహించిన డాక్టర్ నవతపై జిల్లా వైద్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాపను బతికించాలని, మెరుగైన చికిత్స అందించాలన్నారు. అనంతరం ఆస్పత్రి ఎదుట బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు న్యాయం చేయాలని కోరుతూ ధర్నా చేపట్టారు.

# ఎల్కతుర్తి మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం

- రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉంటా. -రైతు ప్రయోజనాలే ప్రధానంగా పనిచేస్తా.
- మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి. -కమిటీకి శుభాకాంక్షలు తెలిపిన పలువురు నాయకులు అధికారులు.



ఎల్కతుర్తి సెప్టెంబర్ 10 (ప్రజా జ్యోతి): ఎల్కతుర్తి కేంద్రంగా నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ తొలి పాలకవర్గం బుధవారం ప్రమాణస్వీకారం చేసింది. చైర్మన్ గా ఎల్కతుర్తి మండలం చింతలపల్లి గ్రామానికి చెందిన సుఖినే సంతాజి, వైస్ చైర్మన్ గా భీమదేవరపల్లి మండలం ముస్తాపూర్ కు చెందిన బొక్కల ప్రవంతి, డైరెక్టర్లుగా కేశవాపూర్ గ్రామానికి చెందిన అబ్బానవేన రాజయ్య, ఎల్కతుర్తి గ్రామానికి చెందిన గొడిశాల రాజయ్య, పెంచికలపేట గ్రామానికి చెందిన దాట్ల ప్రవీణ్, సూరారం గ్రామానికి చెందిన బచ్చు బాపురావు, దామెర గ్రామానికి చెందిన మంతుర్తి రాజయ్య, ముల్కనూరు గ్రామానికి చెందిన గణబోయిన కొమురయ్య, వంగర గ్రామానికి చెందిన రామోజు మొండయ్య, కొత్తకొండ గ్రామానికి చెందిన జోడుముంతల వెంకటస్వామి, ముల్కనూరు గ్రామానికి చెందిన షేక్ హకీమ్ పాషా, ఎర్రబెల్లి గ్రామానికి చెందిన మాలోతు జగన్, జీలుగుల గ్రామానికి చెందిన బండి సుధాకర్ తో పాటు పి ఏ సి ఎస్ చైర్మన్, జిల్లా మార్కెటింగ్ అధికారి, వ్యవసాయ సహాయ సంచాలకులు, ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి లు డైరెక్టర్ లుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సంతాజి మాట్లాడుతూ రైతు ప్రయోజనాలే ప్రధానంగా పనిచేయడంతో పాటు 24 గంటలు రైతులకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి పలు పార్టీల నాయకులు, అధికారులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షులు అంబాల శ్రీకాంత్ (బక్కి) సింగిల్ విండో డైరెక్టర్ ముప్పు మహేందర్, హింగే శ్రీకాంత్, పాక రమేష్, అంబాల స్వామి, జిలుగుల మాజీ సర్పంచులు గూటం జోగిరెడ్డి, రావుల రమేష్, ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ ఉపకులాల కృతజ్ఞత సన్మాన సభకు హాజరైన మంత్రి సీతక్క




ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి): ములుగు జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్లో బుధవారం గద్దం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఎస్సీ ఉపకులాల కృతజ్ఞత సన్మాన సభ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ..ములుగు జిల్లాలోఉన్న ఉపకులాలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ అవకాశాలు ఇస్తానని నామినేటెడ్ పదవుల్లో ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేక అవకాశం ఇస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నియోజకవర్గంలో ఎస్సీ ఉప కులాలకు 100 ఇండ్లు కేటాయిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ములుగు జిల్లా కేంద్రంలో ఉప కులాలకు కమ్యూనిటీ భవనాన్ని నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. ఉప కులాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీల వర్గీకరణ చేసి చేసిందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్సీల వర్గీకరణ చేసినందుకు కృతజ్ఞతగా సీతక్కకు ఉప కులాల ఆధ్వర్యంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉన్న దాదాపు 30 మంది ఉత్తమ కళాకారులకు మంత్రి సీతక్క చేతులమీదుగా సన్మాన కార్యక్రమం జరిగింది. అదేవిధంగా కృతజ్ఞత సన్మాన సభ కన్వీనర్ కో కన్వీనర్లకు కూడా మంత్రి సీతక్క చేతులమీదుగా సన్మాన కార్యక్రమాలు జరిగాయి. ఉపకులాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గద్దం వెంకటేశ్వర్లు అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణితో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర,జిల్లా, బ్లాక్ మండల,గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలతో పాటు ఉపకులాల నాయకులు తూర్పాటి కుమారస్వామి,బద్దుల రమేష్,జన్నారపు రమేష్, కర్ణగంటి గోపాల్,వెంకట్రాం నర్సయ్య,మిత్తుల పద్మశ్రీ అవార్డు గ్రహీత గద్దం సమ్మయ్య,జబర్దస్త్ రాజ మౌళి,సింగర్ రమేష్,సింగర్ రజిత,పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గజవెల్లి గణపతి,చిందు హక్కుల పోరాట సమితి పోరాట సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి రమేష్, చంద్ర,జెన్కో జూనియర్ అకౌంటెంట్ తిరుపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు నెమలి నర్సయ్య మాదిగ, జన్ను రవి మాదిగ,గణేష్, రాజేశ్వర్ శ్రీకాంత్,ప్రభాకర్, గోపి,మల్లేష్,శరత్,నక్క భిక్షపతి,అలాగే కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు ఎండి సర్వర్,కొండపర్తి సదయ్య, పెండ్యాల సలేంద్రం తదితరులు పాల్గొన్నారు.

